# ఆస్పత్రిలో భార్య.. షూటింగ్ మధ్యలోనే వచ్చేసిన తమిళ హీరో అజిత్


కోలీవుడ్ స్టార్ నటుడు అజిత్ కుమార్ భార్య నటి షాలిని ఆస్పత్రిలో చేరింది. అనారోగ్యం కారణంగా షాలినికి మంగళవారం చెన్నైలో చిన్న సర్జరీ జరిగింది. ప్రస్తుతం కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు. అయితే షాలినికి సర్జరీ అయిన విషయం తెలుసుకున్న తన భర్త అజిత్ అజర్‌బైజాన్ నుంచి హుటాహుటిన చెన్నైకు వచ్చాడు. ఇక



ఆస్పత్రిలో అజిత్‌తో దిగిన ఫొటోను షాలిని సోషల్ మీడియా వేదికగా పంచుకుంటూ.. లవ్ యూ ఫరెవర్ అంటూ క్యాప్షన్ ఇచ్చింది.అజిత్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'విడాముయర్చి' ఏకే 62గా వస్తున్న ఈ సినిమాకు మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. ఎంత వాడు గాని తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా రానుండటంతో మూవీ భారీ అంచనాలు ఉన్నాయి. ఈ మూవీ ప్రస్తుతం అజర్‌బైజాన్‌లో షూటింగ్ జరుపు కుంటుంది. ఇక షాలిని ఆస్పత్రిలో ఉండటంతో కొన్ని రో జులు అజిత్ షూటింగ్‌కు విరామం ఇవ్వనున్నట్లు సమా చా రం.కోలీవుడ్ టాప్ ప్రొడక్షన్ హౌస్ లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ ఈ సినిమాను నిర్మి స్తుండగా.. ఈ చిత్రంలో యాక్షన్ కింగ్ అర్జున్, రెజీనా కసాండ్రా, అరవ్ కిజర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాబోతున్న ఈ చిత్రానికి అనిరుథ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీలో బాలీవుడ్ స్టార్ హీరో సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు.

## బిగ్‌బీతో డైలాగులు షేర్ చేసుకుంటాననుకోలేదు..

### కల్కి 2898 ఏడీపై అర్జున్ దాస్



గ్లోబల్ స్టార్ ప్రభాస్ కాంపౌండ్ నుంచి వచ్చిన కల్కి 2898 ఏడీ గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రికార్డు పరంపర కొనసాగిస్తుందని తెలిసిందే. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన ఈ సైన్స్ ఫిక్షన్ జోనర్ ప్రాజెక్ట్ జూన్ 27 (గురువారం) ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది.ఈ చిత్రం లో వన్ ఆఫ్ ది కీ రోల్ లార్డ్ కృష్ణ. ఈ పాత్రకు ప్రముఖ తమిళ నటుడు అర్జున్ దాస్ (బుట్టబొమ్మ ఫేం) అందించిన వాయిస్ ఓవర్ మెయిన్ హైలెట్‌గా చెప్పొచ్చు. తెరపై లార్డ్ కృష్ణగా కృష్ణకుమార్ నటనకు ఎంత ఇంప్రెషన్ వచ్చిందో.. అంతకు మించి వాయిస్ ఓవర్‌కు కూడా మంచి గుర్తింపు వచ్చిందనడంలో ఎలాంటి సందేహం లేదు. కాగా కల్కి 2898 ఏడీలో తాను భాగమైనం దుకు తన సంతోషాన్ని సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకున్నాడు అర్జున్ దాస్.కల్కిలో అవకాశం రావడం గురించి మాట్లాడుతూ.. నాకు కొన్ని వారాల క్రితం స్వప్న ఫోన్ చేసి కల్కిలో శ్రీకృష్ణుడి పాత్రకు డబ్బింగ్ చెబుతావా అని అడిగారు. మమ్మల్ని నమ్మమని అమితాబ్ బచ్చన్‌తో మాట్లాడతానని ఆమె చెప్పే వరకు సంకోచంగానే ఉన్నా. నేను బిగ్‌బీ వీరాభిమానిగా డబ్బింగ్ చేయగలనని ఖచ్చితంగా తెలియదు. హైదరాబాద్ వచ్చిన తర్వాత అమితాబ్ సర్ డబ్బింగ్ వాయిస్ విన్నాను. ఆయన ఐకానిక్ వాయిస్ విన్నప్పుడు స్కూల్‌లో ఆయన డైలాగ్‌లను అనుకరించిన జ్ఞాపకాలు నాకు తిరిగి వచ్చాయి.

సినిమాలో నేను బిగ్‌బీతో డైలాగులు షేర్ చేసుకుంటానని గ్రహించడానికి కొంత సమయం పట్టింది. నన్ను నేను సంగ్రహించుకున్న తర్వాత డబ్బింగ్ ప్రారంభించానంటూ చెప్పుకొచ్చాడు.మాగ్నమ్ ఓపస్‌లో భాగమయ్యే అవకాశమిచ్చిన వైజయంతీ మూవీస్, స్వప్నాదత్, నాగ్ అశ్విన్, ప్రభాస్, అమితాబ్ బచ్చన్, దీపికా పదుకొనే, కమల్ హాసన్‌తో ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు. ఇది గొప్ప సత్కారంగా భావిస్తున్నా.



# ప్రభాస్ 'సలార్ 2' సెట్స్ పైకి వెళ్లేది అప్పుడే.!



బాహుబలి తర్వాత 'సలార్'తో ఆ రేం జ్‌లో బ్లాక్ బస్టర్ అందు కున్నాడు రెబల్‌స్టార్ ప్రభాస్. కేజీఎఫ్ ఫేం ప్రశా ంత్ నీల్ దర్శక త్వంలో తెరకెక్కిన ఈ యాక్షన్ థ్రిల్లర్ మరో సారి డార్లింగ్ స్టామీ నాను ఇండస్ట్రీకి చాటిచెప్పింది. బాక్సాఫీస్ వద్ద ఏకంగా రూ.700 కోట్లకుపైగా వసూళ్లు సాధించింది. ప్రభాస్‌కు, ఆయన అభిమానులకు ఎన్నో తీపి జ్ఞాపకాలను అందించింది. అయితే ఈ సినిమాకు సీక్వెల్ రానున్న విషయం తెలిసిందే. మొదటి పార్ట్ సలార్: పార్ట్ 1 సీజ్ ఫైర్ అంటూ రాగా.. సలార్: పార్ట్ 2-శౌర్యంగ పర్వం అంటూ రాబోతుంది. అయితే పార్ట్ 2 అనౌన్స్ చేశారు కానీ ఇప్పటివరకు అయితే సెట్స్ మీదకి వెళ్లలేదు. ఇక ఈ మూవీ షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ అవుతుందా.. ఎప్పుడెప్పుడు చూద్దామా అని ఫ్యాన్స్? ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ సినిమా షూటింగ్?కు సంబంధించి ఓ వార్త నెట్టింట వైరల్ అవుతుంది.సలార్ 2 షూటింగ్ ఆగస్టు 10 నుంచి హైదరాబాద్‌లో ప్రారంభం కానుందని..

దీనికోసం భారీ సెట్ వేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. మరోవైపు ప్రభాస్ లేకుండా వచ్చే సన్నివేశాలను ఇప్పటికే 20 శాతం మేకర్స్ పూర్తి చేసినట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు ప్రభాస్ నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ కల్కి 2898 ఏడీ గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద అద్భుతాలు సృష్టిస్తుంది.

## పాపులర్ టెక్నీషియన్‌తో లోకేశ్ కనగరాజ్..

### రజినీకాంత్ కూలీ తాజా వార్త



తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ టైటిల్ రోల్‌లో నట ిస్తోన్న చిత్రం కూలీ . కోలీవుడ్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో తలైవా 171 తెరకె క్కుతోంది. ఇప్పటికే లాంఛ్ చేసిన టైటిల్ టీజర్ నెట్టిం ట హల్ చల్ చేస్తోంది. బంగారంతో డిజైన్ చేసిన ఆయుధాలు, వాచ్ చైన్లతో సూపర్ స్టార్ చేస్తున్న స్టైలిష్ ఫైట్ సన్నివేశాలు సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. గోల్డ్ అక్రమ రవాణా నేపథ్యంలో సినిమా సాగనున్నట్టు టీజర్‌తో క్లారిటీ ఇచ్చేశాడు లోకేశ్ కనగరాజ్.%జల్లికట్టు, విక్రమ్, సర్కార్ చిత్రాలకు పనిచేసిన పాపులర్ సినిమాటోగ్రాఫర్ ఈ చిత్రానికి పనిచేస్తున్నారని, జులై షూటింగ్ షెడ్యూల్‌తో వర్కింగ్ మూడ్‌లోకి రాబోతున్నామని తెలియజేశాడు లోకేశ్ కనగరాజ్. ఒకేసారి రెండు అప్‌డేట్స్ అందించి అభిమానులు, మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తున్నాడు లోకేశ్. కూలీలో పాపులర్ నటుడు, బాహుబలి ఫేం సత్యరాజ్ రజినీకాంత్ స్నేహితుడిగా కనిపించబోతున్నట్టు ఇప్పిటకే వార్తలు వచ్చాయని తెలిసింది.ఈ చిత్రంలో రజినీకాంత్ స్మగ్లర్‌గా కనిపించబోతున్నట్టు టైటిల్ టీజర్‌తో హింట్ ఇచ్చాడు డైరెక్టర్. రజినీకాంత్‌లోని విలనిజం అంటే తనకు చాలా ఇష్టమని.. రోబో సినిమా తర్వాత తలైవా విలనిజాన్ని ఎలివేట్ చేయబోతున్నానని ముందుగా చెప్పినట్టుగానే.. కూలీలో తలైవా కనిపించబోతున్నాడని తెలిసిపోతుంది. ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ తెరకెక్కిస్తున్నారు.

## బాలీవుడ్ 'మర్యాద రామన్న'కు సీక్వెల్.. అజయ్ దేవగణ్‌కు జోడిగా మృణాల్ ఠాకూర్.?



బాలీవుడ్ నుంచి ఎంట్రీ ఇచ్చి తెలుగులో స్టార్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది సీతారామం బ్యూటీ మృణాల్ ఠాకూర్. ఈ భామ ప్రస్తుతం ఫుల్ జోష్‌లో ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటికే సిద్ధాంత్ చతుర్వేదితో ఒక మూవీ చేస్తున్న మృణాల్ మరో బంపర్ ఆఫర్ కొట్టినట్లు తెలుస్తుంది.బాలీవుడ్ స్టార్ హీరోలు అజయ్ దేవ గణ్- సంజయ్ దత్ ప్రధాన పాత్రల్లో వచ్చిన సూపర్ హిట్ చిత్రం 'సన్? ఆఫ్ సర్దార్. రాజమౌళి తీసిన మర్యాద రామన్న సినిమాకు రీమేక్‌గా వచ్చిన ఈ చిత్రం హిందీలో సూపర్ హిట్ అందుకుంది. ఇక ఇదే సినిమాకు ప్రస్తుతం సీక్వెల్ రాబోతుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలోనే పట్టాలెక్కనుంది. అయితే ఈ ప్రాక్ట్‌లో అజయ్ దేవగన్ సరసన మృణాల్ ఠాకూర్ నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే ఈ మూవీకి సంబంధించి మృణాల్‌ను సంప్రదించగా మృణాల్ ఒకే చెప్పినట్లు టా క్. ఈ మూవీ తొలి షెడ్యూల్ షూటింగ్?ను స్కాట్లాండ్‌లో ప్లాన్ చేయనున్నట్లు సమాచారం.

## మరిన్ని భాషల్లో గీతాంజలి మళ్లీ వచ్చింది.. ఏ ప్లాట్‌ఫాంలోనంటే?



రాజోలు భామ అంజలి తెలుగు, తమిళ భాషల్లో ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ భామ లీడ్ రోల్‌లో నటించిన చిత్రం గీతాంజలి మళ్లీ వచ్చింది హార్రర్ జోనర్‌లో వచ్చిన ఈ చిత్రానికి శివతుర్లపాటి (డెబ్యూ) దర్శకత్వం వహించాడు. 50వ సినిమాగా తెరకెక్కిన ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కాగా.. బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది.

మరోవైపు ఓటీటీ ప్లాట్‌ఫాంలో కూడా సందడి చేస్తోంది. ప్రస్తుతం పాపులర్ తెలుగు ఓటీటీ ప్లాట్‌ఫాం ఆహాలో స్ట్రీమింగ్ అవుతోంది. కాగా ఈ సినిమాను మరింత ఎక్కువ మంది ప్రేక్షకులకు దగ్గర చేసేందుకు మరిన్ని భాషల్లో అందుబాటులోకి తీసుకొచ్చారు మేకర్స్. గీతాంజలి మళ్లీ వచ్చింది ఇక అమెజాన్ ప్రైమ్ వీడియోలో తమిళం,వచ్చేసింది.



## అంతకు ముందే గెస్ట్ రోల్.. కీర్తిసురేశ్-అట్లీ సినిమాలో సల్మాన్ ఖాన్..!



కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ కుమార్ బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్ బేబీ జాన్ సినిమా తెరకెక్కిస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీలో నేషనల్ అవార్డు విన్నింగ్ హీరోయిన్ కీర్తి సురేశ్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. వామికా గబ్బి మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో కనిపించనుంది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు తెలియజేస్తూ లాంచ్ చేసిన పోస్టర్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది.వరుణ్ ధవన్ గుండాలతో తలపడుతున్న స్టిల్ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది. తాజాగా మేకర్స్ ఆసక్తికర అప్‌డేట్ అందించారు. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్ గెస్ట్ రోల్‌లో నటిస్తున్నాడు. అట్లీ డైరెక్షన్‌లో సల్మాన్ ఖాన్ ఇటీవలే ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే. అంతకంటే ముందే అట్లీ తొలిసారిగా హిందీలో నిర్మిస్తున్న బేబీ జాన్‌లో సల్లూ భాయ్ కామియో రోల్‌లో కనిపించనుండటంతో అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. వరుణ్ ధవన్, సల్మాన్ ఖాన్‌పై వచ్చే సీక్వెన్స్‌ను ఆగస్టులో షూట్ చేయనున్నట్టు బీటౌన్ సర్కిల్ టాక్.ఈ రక్తపాతం మరింత రక్తస్రావం కానుంది..అద్భుతమైన యాక్షన్ ఎంటర్‌టైనర్ క్రిస్మస్ కానుకగా వస్తోందని ఇప్పటికే తెలియజేశాడు అట్లీ. బేబీ జాన్ చిత్రానికి కోలీవుడ్ డైరెక్ట్ కాలీస్ దర్శకత్వం వహిస్తున్నాడు.ఈ మూవీ నుంచి ఇటీవలే లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేస్తోంది. ఈ మూవీకి థమన్ సంగీతం అందిస్తున్నాడు.. సినీ1 స్టూడియోస్, జియో స్టూడియోస్‌తో కలిసి ప్రియాఅట్లీ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. బేబీజాన్ కీర్తిసురేశ్ బాలీవుడ్ డెబ్యూ సినిమా కావడం విశేషం.

## కమల్ హాసన్ ఇండియన్ 2కు సూపర్ క్రేజ్.. ఐమాక్స్ వెర్షన్ రెడీ




ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీతోపాటు గ్లోబల్ ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం ఇండియన్ 2 . కమల్‌హాసన్ శంకర్ కాంబోలో భారతీయుడుకు సీక్వెల్‌గా వస్తోంది. జులై 12న తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా మారిపోయింది కమల్ హాసన్ టీం. ఇటీవలే రిలీజ్ చేసిన ట్రైలర్ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తోంది.

రిలీజ్‌కు ముందే మరో క్రేజీ వార్త నెట్టింట సందడి చేస్తోంది. ఇండియన్ 2 ఐమ్యాక్స్ వెర్షన్‌లో కూడా సందడి చేయనుంది. తాజా సమాచారం ప్రకారం సింగపూర్‌లో ఈ వెర్షన్ అందుబాటులో ఉండనుంది. కమల్ హాసన్ అభిమానులకు ఇక విజువల్ ట్రీట్ పక్కా అని ఈ వార్త చెప్పకనే చెబుతోంది. కమల్ హాసన్‌కు ప్రపంచవ్యాప్తంగా ఏ రేంజ్‌లో ఫాలోయింగ్ ఉందో ఈ అప్‌డేట్ మరోసారి చెప్పకనే చెబుతోంది. మరి ఇండియాలో కూడా ఐమాక్స్ వెర్షన్ రిలీజ్ చేస్తారా.. అనేది తెలియాల్సి ఉంది.మేకర్స్ ఇప్పటికే ఇండియన్ 2 నుంచి లాంఛ్ చేసిన గ్లింప్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. పాన్ ఇండియా కథాంశంతో తెరకెక్కుతోన్న ఈ మూవీలో ఎస్‌జే సూర్య, బాబీ సింహా, సిద్దార్థ్, సముద్రఖని, లెజెండరీ కమెడియన్ బ్రహ్మానందం, మధుబాల, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీని లైకా ప్రొడక్షన్స్ -రెడ్ జియాంట్ మూవీస్‌పై ఉదయనిధి స్టాలిన్-సుభాస్కరన్ తెరకెక్కిస్తున్నారు.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana. RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com